విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శుక్రవారం 20 - 12 - 2024

# నలుగురు అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

- విద్యుత్ ట్రాన్సుఫార్మర్లలోని 630 కిలోల రాగి మరియు అల్యూమినియం, వైర్లు స్వాధీనం...
- నలుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్టు చేసిన సిసిఎస్, నంతపురం రూరల్ పోలీసులు
- అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలో ఏడాది నుండీ జరిగిన 33 దొంగతనాలలో రికవరీలు చూపిన పోలీసులు
- మీడియా సమావేశం నిర్వహించి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్





అనంతపురం, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

రాఘవేంద్ర కీలకమైన నిందితుడు. ఇతను వృత్తిరీత్యా ఎలెక్ట్రీషియన్. విద్యుత్ శాఖ స్థానిక అధికారులకు మరియు హెల్పర్లకు సపోర్ట్ వర్కర్ గా వెళ్లేవాడు. పని ఉన్న రోజు ఇతనికి కూలీ ఇచ్చేవారు. సొంత ఇల్లు కట్టుకోవాలనే చిరకాల కోరిక ఇతనికి ఉండేది. రోజువారీ వచ్చే కూలీ డబ్బులతో కుటుంబ పోషణకు సరిపోయేది. ఈక్రమంలో ఇల్లు అయ్యే నిర్మాణపు ఖర్చుల కోసం చోరీలు చేయాలనుకున్నాడు. రైతుల వ్యవసాయ కనెక్షన్లకు సంబంధించిన విద్యుత్ ట్రాన్సుఫార్మర్ల రిపేరీలో తనకున్న అనుభవం దృష్ట్యా ట్రాన్సుఫార్మర్లలోని రాగి అల్యూమినియం, వైర్లను దొంగలించేందుకు సిద్ధమయ్యాడు. విద్యుత్ బిల్లులు తీసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులైన చిరంజీవి, పరంధామలను జత చేసుకున్నాడు. వీరితో పాటు పరారీలో ఉన్న వాసు కూడా ముఖ్యుడే. ఇతనిపై కంబదూరు పోలీసు స్టేషన్ లో రౌడీషీట్ కూడా ఉంది. రాఘవేంద్ర, చిరంజీవి, పరంధామల ముఠాతో కలిసి ఇతను మరియు మిగితా నిందితులైన వన్నూరుస్వామి ఏ జానీ, ఎర్రిస్వామి లు తోడయ్యారు. ఈ ముగ్గురు కూడా విద్యుత్ శాఖ హెల్పర్లకు సపోర్ట్ వర్కర్లుగా వెళ్లే వారు. విద్యుత్ శాఖ హెల్పర్లకు అయిన వన్నూరుస్వామి ఏ జానీ, ఎర్రిస్వామి లు దొంగతనం చేయుటకు అనువైన ప్రేదేశాలను మరియు రాగి వైర్ కలిగిన విధ్యుత్ ట్రాన్స్ఫార్మర్లను గుర్తించి రాఘవేంద్ర కు చెర వేసే వారు. గత ఏడాది నుండీ అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలలోని వ్యవసాయ తోట్లలో ఉంటున్న విద్యుత్ ట్రాన్సుఫార్మర్లను టార్గెట్ చేసుకుని ఈ ముఠా సభ్యులు వెళ్లి చోరీలు చేశారు. చోరీల సమయంలో ట్రాన్సుఫార్మర్ విప్పి అందులో ఉన్న రాగి, అల్యూమినియం వైర్లను సంచుల్లో తరలించడం... విక్రయించేందుకు సులువుగా ఉండేలా వైర్లను ముద్దలుగా చేయించి స్థానిక కక్కలపల్లి సమీపంలోని ఓ గుడిసెలో వీరు దాచారు. ఈ చోరీ సొత్తును హైదరాబాద్ లో విక్రయించేందుకు సిద్ధమైన సమయంలో పోలీసులకు ఆ సమాచారం వెళ్లడం... అరెస్టు చేయడం జరిగింది.

రైతుల వ్యవసాయ మోటార్లు, విద్యుత్ ట్రాన్సుఫార్మర్ల చోరీలపై ప్రత్యేక నిఘా... అరెస్టు వివరాలు

రైతుల వ్యవసాయ మోటార్లు, విద్యుత్ ట్రాన్సుఫార్మర్ల చోరీలపై ప్రత్యేక నిఘా వేయాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో అనంతపురం అడిషనల్ ఎస్పి శ్రీ డివి.రమణ మూర్తి పర్యవేక్షణ లో, అనంతపురము సిసిఎస్ సి.ఐ లు ఇస్మాయిల్, జైపాల్ రెడ్డి మరియు అనంతపురం రూరల్ సి.ఐ శేఖర్, రూరల్ ఎస్ఐ రామ్ బాబు ల ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా వేశారు. పక్కారాబడిన సమాచారంతో ఈ సి.ఐ ల ఆధ్వర్యంలో సిసిఎస్ హెడ్ కానిస్టేబుళ్లు మల్లికార్జున, చంద్రశేఖర్, శ్రీధర్ ఫణి, శ్రీనివాసులు, నరసింహులు, వెంగప్ప... కానిస్టేబుళ్లు రంజిత్ కుమార్, బాలకృష్ణ, షామీర్ లు మరియు అనంతపురం రూరల్ హెడ్ కానిస్టేబుళ్లు గిరిబాబు, ప్రసాద్, కానిస్టేబుళ్లు రాజు, శివయ్య, ప్రసాద్, పాండవ, అనిల్ కుమార్ లు ప్రత్యేక బృందంగా ఏర్పడి స్థానిక కక్కలపల్లి సమీపంలోని ఓ గుడిసెలో దాచిన రాగి, అల్యూమినియం వైర్లను స్వాధీనం చేసుకున్నారు. రైతులను ఇబ్బందిపెడుతున్న ఈ అంతర్ జిల్లా దొంగల ముఠాను చాకచక్యంగా పట్టుకున్న అనంతపురం సిసిఎస్ సి.ఐ ఇస్మాయిల్ మరియు అనంతపురం రూరల్ సి.ఐ శేఖర్, రూరల్ ఎస్ఐ రామ్ బాబు ల బృందాలను జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ అభినందించారు.

## యం.ఆర్.పి.యస్.యల్లనూరు నూతన మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



తాడిపత్రి, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

తాడిపత్రి తాలూకా నియోజకవర్గం లో ప్రతి మండలంలో దళితుల జాతికోసంమందాకృష్ణ మాదిగ ఆదేశాల అనుసరించి ప్రతి గ్రామంలో దండోరా దిమ్మలు నిర్మించి జెండా ఎగురవేయాలని పిలుపు నిచ్చిన

డాక్టర్ సామ్రాట్ కే.బి.మధు

మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పునర్ నిర్మాణ గ్రామ,మండల కమిటీల ప్రక్రియల భాగంగా అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం ఎల్లనూరు మండల లోని గ్రామకమిటీలను పూర్తి చేసుకొని 17.12.2024న నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సమావేశానికి పుట్లూరు, యల్లనూరు మండల పర్యవేక్షకులు ఈ నాటి సమావేశానికి సభాధ్యక్షులు సీనియర్ యం.ఆర్.పి.యస్ నేత పీ.కే. గంగరాజు మాదిగ గారి అధ్యక్షత న నిర్వహించడం జరిగింది

నవయుగ అంబేద్కర్,మహాజన నేత, బడుగు బలహీన వర్గాల ఆశ్యా జ్యోతి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి 30 సంవత్సరాల మాదిగల పోరాటం ఎస్సీ రిజర్వే షన్లు వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేసినటువంటి సందర్భాన్ని గుర్తు చేస్తూ భవిష్యత్తులో వర్గీకరణ అమలు చేసుకోవడం కోసం అమలు అయినా తర్వాత జాతి బిడ్డలను ఉద్యోగాల వైపు మళ్ళించే విధంగా చైతన్యం చేయడం జరిగింది ఉద్యమ చరిత్రను ప్రతి ఒక్కరూ చాలా క్షుణ్ణంగా వివరించడం జరిగింది మందకృష్ణ మాదిగ గారి పోరాటం పోరాటపటీమ ఈ సమాజంలో ఆదర్శవంతమైనదని తెలిపారు అట్లాగే ఎల్లనూరు మండలంలో ప్రతి గ్రామంలోని యం.ఆర్.పి. యస్ జెండా దిమ్మెలను ఏర్పాటు చేసి దండోరా జెండాలను ఎగురవేయాలని నాయకులు పిలుపు నిచ్చారు

గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారు ఏ పిలుపునిచ్చిన ఈ మండలం నుంచి ఎప్పుడు ఎక్కడికైన పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలని వివిధ సమస్యల పైన పోరాటాలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది

ఈ సమావేశంలో యల్లనూరు, పుట్లూరు పర్యవేక్షకులు సీనియర్ నాయకులు పి.కే.గంగరాజు మండల ఇంచార్జ్ రేకులకుంట రామాంజి, సీనియర్ నాయకులు తిమోతి, బాల నరసింహులు, వెంకటేశులు,శంకర్,నార్పల మండల అధ్యక్షులు రమణ,బుక్కరాయసముద్రం మండల అధ్యక్షులు నాగరాజు, గుమ్మగట్ట మండల ఇన్చార్జి రాము,వెంకటాపురం మారుతి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎల్లనూరు మండల యం.ఆర్.పి.యస్ కమిటీ

గౌరవ అధ్యక్షులు :తిమోతి మాదిగ ఎల్లనూరు

గౌరవ సలహాదారులు: బాల నరసింహులు మాదిగ సింగవరం

మండల అధ్యక్షులు:పూజారి నరసింహమూర్తి మాదిగ గుడ్డమర్రి,

ఉపాధ్యక్షులు

1) బంగారు ఓబులేష్ మాదిగ గొడ్డుమర్రి 2) వై రవిశంకర్ మాదిగ వేములపల్లి

3) ప్రహల్లాద మాదిగ ఎల్లనూరు, ప్రధాన కార్యదర్శి: మేకల నాగభూషణ్ మాదిగ వాసాపురం కార్యదర్శి ప్రతాప్ మాదిగ గొడ్డుమర్రి, సహాయ కార్యదర్శి ఆంజనేయులు మాదిగ మేడికుర్తి, కోశాధికారి: శంకర్ మాదిగ ఎల్లనూరు

కార్యవర్గ సభ్యులు: 1. చిన్న ఓబుల మాదిగ తిరుమలాపురం 2. సుధాకర్ నాయక్ వెంకటం పల్లి 3. వెంకటేశులు మాదిగ గొడ్డుమర్రి 4. సురేంద్ర మాదిగ మేడికూర్తి 5. మేకల బాలన్నమాదిగ గడ్డవారిపల్లి, మహిళా మండల అధ్యక్షురాలు గొడ్డుమరి బంగారు రాములమ్మ, వేములపల్లి రాజమ్మ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు తిమోతి, బాల నరసింహులు, వెంకటేశులు, శంకర్,నార్పల మండల అధ్యక్షులు రమణ, బుక్కరాయసముద్రం మండల అధ్యక్షులు నాగరాజు, గుమ్మగట్ట మండల ఇన్చార్జి రాము,వెంకటాపురం మారుతి తదితరులు పాల్గొన్నారు

## విజయవాడ వైసిపి పార్టీ భవిష్యత్ కార్యాచరణ సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి





కూడేరు, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి, మండల ఎంపీపీ నారాయణరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి మాజీ జెడ్పిటిసి మేరీ నిర్మలమ్మ విజయవాడలోనే వైయస్సార్సీపి కేంద్ర పార్టీ కార్యాలయంలోని భవిష్యత్ కార్యాచరణ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఉరవకొండ నియోజకవర్గం లోని వైసిపి పార్టీ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక భవిష్యత్తు విధివిధానాలపై మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో చర్చించారు. అలాగే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏర్పాటై దాదాపు 9 నెలలు కావస్తున్న సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోవడం, రాష్ట్రం ప్రజలపై విద్య చార్జీల భారం మోపడం , రాష్ట్రంలోనే రైతాంగాన్ని ఆదుకోలేకపోవడం లాంటి తదితర పలు ప్రజా సమస్యలపై చర్చించారు.

## జాతీయ సెపక్ తక్రా క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ





ఉరవకొండ, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా సెపక్తక్రా సంఘం ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు ఉరవకొండ పోలీస్ డిపార్ట్మెంట్, ఆర్డిటి, మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారి సహాయ సహకారాలతో ఈ నెల 15 నుండి 19 వరకు జరిగిన శిక్షణ కార్యక్రమంనిర్వహించారు.

గురువారంతో ముగిసాయి దీనితో స్థానిక ఆర్డిటి సెంటర్ నందు క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి ఎం అండ్ డి ఆఫీసర్ క్రిష్టప్ మరియు సీఐ చిన్న గౌస్, ఎస్సై జనార్ధన్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు జిల్లా సంఘం కార్యదర్శి ఎం ఎన్ షాహిన్ గారు సెంట్రల్ హై స్కూల్ ఇన్చార్జ్ హెచ్ఎం దావూద్ గణేష్ బాబు క్రీడా దుస్తులు క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈనెల 23 నుంచి 27 వరకు కేరళ రాష్ట్రంలో పయనీర్లు జరిగే జాతీయ స్థాయి పోటీలలో ఈ జట్టు పాల్గొంటుంది అని రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు పిడి మారుతి ప్రసాద్ తెలిపారు.

## సమీక్ష సమావేశంలో పాల్గొన్న శ్రీమతి బోయ గిరిజమ్మ




అనంతపురం, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

ఉమ్మడి అనంతపురం జిల్లా స్థానిక ప్రజా ప్రతినిధులతో తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి గారు చైర్ పర్సన్ గారితో కలసి మాట్లాడారు, జిల్లాలో పార్టీ పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని. ఉమ్మడి అనంతపురము జిల్లాలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతంపై దృష్టి పెట్టాలని వారికి జగన్ మోహన్ రెడ్డి గారు సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసన సభ సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, పార్టీ సీనియర్ నేతలతో పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో అర్జీలను స్వీకరిస్తున్న డిప్యూటీ తహశీల్దార్



కూడేరు, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని మరుట్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం రోజున డిప్యూటీ తాసిల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో ప్రజలు రైతుల నుండి వస్తున్నటువంటి ఆర్జీలు పరిశీలించి అర్హత ఉండి పరిష్కారం కానీ సమస్యల ను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కార దిశగా ప్రయత్నిస్తామని డిప్యూటీ తాసిల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్ అన్నారు. ఈ రెవెన్యూ సదస్సు కు మొత్తం 19 అర్జీలు రాగా అందులో 18 అర్జీలు భూమికి సంబంధించినవి అయితే ఒక అర్జీ రస్తాకు సంబంధించిన వచ్చాయని డిప్యూటీ తాసిల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కింగ్ డోగ్జా 100-200యమ్. యల్ మందు త్రాగిన మహిళ




అనంతపురం, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

అనంతపురం సింధు అనే ఇరువై సంత్సరాల,మహిళా ఐదు నెలల గర్భవతి ఐదు రోజుల కిందట అనంతపురం వంశీ హాస్పిటల్ నందు మధ్యాహ్నం 12:30 గంటలకి తుమ్ముకుంట గ్రామం, కుందుర్పి మండలం, అనంతపురంలో తన నివాసంలో కింగ్ డోగ్జా 100-200యమ్. యల్ మందు త్రాగిన అనంతరం తలనొప్పి, చెమట పట్టడం, కడుపులో మంట మరియు నొప్పి, ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది, వాంతులు చేసుకున్నారు. హుటాహుటిన అనంతపూర్ లోని హుఅరవింద్ నగర్ మొదటి క్రాస్ రోడ్ క్రాస్ లో ఉన్న వంశీ హాస్పిటల్ కి రావడం జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ




కూడేరు, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

కూడేరు మండల స్థానిక మండల పరిధిలోని పి.నారాయణపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు,గోవిందు రెడ్డి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కున గురువారం టిడిపి రాష్ట్ర సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు తమ స్వగృహము నందు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి1, 22, 327 రూపాయలు చెక్కును అందించారు. బాధితులకు తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఆయనతెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి , బోయి నారాయణస్వామి, తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మనవల ఆంజనేయులు..



అనంతపురం, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన సందర్భంగా ప్రజారక్షణ సమితి ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనవల ఆంజనేయులు వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు అఖిలభారత బహుజనుల సంక్షేమ సంఘంప్రజారక్షణ సమితి వ్యవస్థాపన అధ్యక్షులు శ్రీరాములు మరియు మాజీ ఎంపీపీ , వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మయ్య మనవాల ఆంజనేయులు ప్రజారక్షణ సమితి కన్వీనర్ ఆదినారాయణ కురుకుంట మహేష్ , వెంకట రాముడు మరియు బుడగ జంగం అంజి రిటైర్డ్ డి సి ఓ మారెప్ప కోపరేటివ్ అధికారి గంగాధర్ విద్యార్థి విభాగం నాయకుడు సురేష్ నాయుడు మరియు కసాపురం ఆంజనేయులు వడ్డే వెంకటేష్ మరియు ఇతరులు పాల్గొన్నారు..

## సిఐ శేషగిరి జన్మదిన వేడుక సందర్భంగా వృద్ధాశ్రమం నందు అన్నదానం



అనంతపురం, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

మడకశిర మండలంలోని గతంలో ఎస్సైగా విధులు నిర్వహించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి, పై అధికారులతో మెప్పు పొందిన సీఐగా తిరుమల క్రైమ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సిఐ శేషగిరి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆర్య ఆరోగ్య అష్టైశ్వర్యాలతో తిరుమల శ్రీనివాసుని కటాక్షం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ మునుముందు ఇంకా ఉన్నంత స్థాయికి ఎదగాలని మనసారా కోరుకుంటూ శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం,వస్త్రధార కార్యక్రమం మరియు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పౌష్టిక ఆహారం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి అభిమానులు కార్పెంటర్ బాబు బాయ్ మెకానిక్ దాదు కానిస్టేబుల్ మసూద్ వలి వెల్డింగ్ హబీదుల్లా గోపి ఇతర అభిమానులు పాల్గొనడం జరిగింది

# జాతీయ ఇంధన పొదుపు కార్యక్రమంలో భాగంలో విద్యుత్ ఉద్యోగస్తులు పట్టణంలో ర్యాలీ

తాడిపత్రి, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

ఈ రోజు ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా తాటిపత్రి సబ్ డివిజన్ వారు తాటిపత్రిమున్సిపాలిటీ లో .. విద్యుత్ ఉద్యోగులు అందరూ ఈరోజు అనగా.19-12బి2024 తేదిన తాటిపత్రి పట్టణము నందు విద్యుత్ ఉద్యోగస్తులు జాతీయ ఇంధన పొదుపు కార్యక్రమం నిర్వహించు భాగంలో కరెంట్ ఆఫీస్ నుంచి వైయస్సార్సర్కిల్ వరకు కరెంటు పొదుపు గురించి పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.. డిఈఈ ప్రభాకర్ రావు మరియు ఎఏఓ నరసప్ప. డి1 ఎఈ శ్రీనివాసరెడ్డి. డి 2 ఏ ఈ వీరాంజనేయరెడ్డి. రూరల్ ఏ ఈ సుదర్శన్ రెడ్డి మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. వినియోగ దారులకు




విద్యుత్ పొదుపు పై అవగాహన కల్పించడం జరిగింది..మరియు సోలార్ అమర్చుకొను ఆవశ్యకత ను తెలియచేసారు...

## అంబేద్కర్ గారిని అవమానిస్తే ఎవరైనా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు సజ్జలదిన్నె ఆనంద్

తాడిపత్రి , డిసెంబర్ 19 (అనంత ప్రభ)

పార్లమెంటు సాక్షిగా జరుగుతున్న సమావేశంలో కొంతమంది ఎంపీలు అంబేద్కర్ గారి గురించి మాట్లాడుతున్న నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ గారి పేరుని అన్నిసార్లు మాట్లాడటం కంటే దేవున్ని తలుచుకుంటే స్వర్గానికైనా వెళతారంటూ హేళనగా అంబేద్కర్ వాదులను అవమానించడం భారత రాజ్యాంగం రాసిన వ్యక్తికి బిజెపి నాయకులు ఇచ్చే గౌరవం ఇదేనా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు

మాట్లాడుతూ అంబేద్కర్ గారు మరణించి 68 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఆయన పేరు తలుస్తుంటేనే ఓరవలేని ప్రజాప్రతినిధులు ఉన్నారంటే ఇంతకన్నా దౌర్భాగ్యం మరొకటి లేదని అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగంలోని పరిపాలన లోభాగం పార్లమెంటు ఒకటైతే పార్లమెంటు సాక్షిగా ఈ విధమైన అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా తక్షణమే అంబేద్కర్ గారి పాదాలు పట్టుకుని కోట్లాది భారతీయులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అమిత్ షా వ్యాఖ్యలను



అడ్డుకోకపోగా సమర్థించిన మోడీకి రానున్న రోజుల్లో బిజెపి హటావో దేశ్ కి బచావో నినాదంతో రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని మతతత్వం పార్టీగా ముద్ర పడిన బిజెపి ఎప్పటికైనా అంబేద్కర్ గారి పై అనుచిత వ్యాఖ్యలు మానుకోకపోతే పార్లమెంట్లో ఎంపీలు ఏ విధంగా అయితే వ్యతిరేకించారూ అదేవిధంగా ప్రజాక్షేత్రంలో ఉద్యమానికి తెర తీస్తామని భవిష్యత్తు కార్యాచరణ పై దళిత ప్రజా సంఘాలతో త్వరలో కార్యచరణ తీసుకుంటామని తెలియజేశారు

## శింగనమల రంగరాయల చెరువు అయుకట్టు భూములకు రహదారులు ఎర్పాటు చేయాలి

శింగనమల, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

శింగనమల రంగరాయలు చెరువు అయికట్టు క్రిందఅధికారికంగా 2400 ఎకరములు అనధికారంగా మరో 1000ఎకరముల వరిపోలాలు తర తరాలు నుండి రైతులు కౌలు రైతులు సాగుచేసుకుంటున్నారు కాని పోలాలకు రహదారులు లేకుండా రైతులు పోలాలు సాగు చేయాలన్నా,ఎరువులు చల్లాలన్నా,అష్టకష్టాలు పడుతున్నారు, రైతులుమెదటి పోలమునుండీ చివరి పోలము వరకు పోవాలంటే 2 కీమీ ఉంటుంది చివరి పోలము రైతు ఓకయూరియా బస్తా 280రూ"కోనుగోలు చేసి అరైతు పోలము వేయాలంటే 300రూ" కూలి ఇచ్చినా బస్తాలు మోసే పరిస్థితి లేదు దుక్కీ దున్ని సాగు చేసి పంటలు పండిస్తే చివరి భూములు రైతులు తిండి గింజలు,గడ్డీ తీసుకురావాలన్నాచాలా ష్టము అందుకే రైతులు పోలాలు సాగు చేయాలంటే రైతులు కౌలు రైతులు అష్టకష్టాలు



పడుతున్నారు కావున ఈ రెవెన్యూ సధస్సు ద్వారానైనా రంగరాయ చెరువు అయుకట్టు భూములకు రహదారులను ఎర్పాటు చేయాలని రెవెన్యూసధస్సు అధికారులకుఎపిరైతుసంఘముద్వారా రైతులతో కలిసి వినతిపత్రము అందించడము జరిగింది.

పాల్గోన్నవారు,బాలక్రిష్ణ,శివయ్య,నన్నేసాహెబ్,పెద్దన్న,తదితరులుపా-ల్గోనడమైనది.

## రెవెన్యూ సదస్సులో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి - తహశీల్దార్ మహబూబ్ బాషా

కూడేరు, డిసెంబర్ 17 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని ఇప్పేరు గ్రామంలో మంగళవారం రోజున ప్రభుత్వ అధికారులు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సుకు స్పెషల్ ఆఫీసర్ రెవెన్యూ అధికారులు గ్రామ సర్పంచ్ ఓబులేసు రైతుల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ భూములకు సంబంధించిన పలు సమస్యలు వినతులు రూపంలో వస్తున్న అర్జీలను రెవెన్యూ రికార్డుల మేరకు ఆధారాలతో తప్పులు లేకుండా మంచి ప్రమాణాలతో కూడిన భూ సమస్యలను క్షేత్ర-స్థాయిలో పరిశీలించి సాధ్యమైనంతవరకు సమస్యల పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తామని తాసిల్దార్ మహబూబ్ బాషా అన్నారు. గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోందని ప్రజలకు రైతులకు మ-రోసారి గుర్తు చేశారు. గ్రామస్థాయిలో భూ సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందని,ఈ రెవెన్యూ సంస్థలో వచ్చిన




వినతులను పరిశీలించగా మొత్తం 84 అర్జీలు రాగా అందులో భూమి కొలతలకు సంబంధించి రెండు అర్జీలు, రస్తా సమస్యల ఐదు, హౌస్ సైట్ నాలుగు అర్జీలు, భూ సమస్యల 32, పెన్షన్26 , హౌసింగ్ 15 అర్జీలు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఓబులేసు, తాసిల్దార్ మహబూబ్ బాషా, స్పెషల్ ఆఫీసర్, వీఆర్వో ఇమ్రాన్, డీటీ, సర్వే డీటీ, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు అమిత్ షా క్షమాపణలు చెప్పాలి. ఐసా -అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని ఆందోళన

ఉరవకొండ, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

కేంద్ర హోం శాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఐసా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎ ఉరవకొండ నియోజకవర్గం కన్వీనర్ భీమేష్ మాట్లాడుతూ. మనువాద, మతోన్మాద కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను పార్లమెంటులో ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటం దుర్మార్గమైన దారుణమైన అహంకార చర్య అనిఅభివర్ణించారు. ఈ మతోన్మాద చర్యను అంబేద్కర్ వాదులు ముక్తకంఠంతో ఖండించారు.

అమిత్ షా రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ కు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హోంశాఖ మంత్రి హోదాలో ఉండి అనుచిత వ్యాఖ్యానాలు తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు

అమిషా నైతిక బాధ్యత వహించి తక్షణం రాజీనామా చేయాలని లేకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఉరవకొండ నియోజకవర్గ కన్వీనర్




కురువ భీమేష్ డిమాండ్ చేశారు.

ఎన్నికల ముందు అంబేద్కర్ నామాన్ని జపిస్తూ ఎన్నికల అనంతరం చౌకబారు విమర్శలు చేయటం తగదన్నారు. హిందమనువాద మతోన్మాద ప్రభుత్వంలో రాజ్యాంగం పై, ప్రభుత్వరంగ సంస్థలపై దాడి చేస్తున్నారన్నారని ధ్వజ మెత్తారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎ ఉరవకొండ మండల అధ్యక్షులు ఎర్రిస్వామి నాయకులు హనుమేష్, చరణ్, ఈశ్వర్, శుభాష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పొదుపు ఆవశ్యకత పై వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన ఏ.పి మోడల్ స్కూల్ విద్యార్థులు



తాడిపత్రి, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

విద్యుత్ వారోత్సవాల సందర్భంగా ఈ రోజు 19.12.2024 తేదిన విద్యుత్ పొదుపు, విద్యుత్ ప్రమాదాల నివారణ ,విద్యుత్ పొదుపు ఆవశ్యకత గురించి ఏ.పి మోడల్ స్కూల్ తాడిపత్రి విద్యార్థులకు విద్యుత్ శాఖ వారు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వారిలో ప్రతిభ కనబరిచిన 7 మంది విద్యార్థులకు డి వై ఈఈ ప్రభాకర్ రావు గారు,డి 1 అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు రెడ్డి , ప్రిన్సిపాల్ మేడం లావణ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమం లో లైన్మెన్ రామాంజనేయులు ,జెఎల్ఎం లు మురళి,ఇజ్రాయిల్ , మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా యమ్. పి. అంబికా లక్ష్మి నారాయణ పుట్టిన రోజు



అనంతపురం, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు తెలుగుదేశం అనంతపురం యమ్. పి. అంబికా లక్ష్మి నారాయణ అరువై సంవత్సరాలు పూర్తి చేసుకొన్న పుట్టిన రోజును తెలుగుదేశం కార్యకర్తలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సమావేశంలో యమ్. పి. గారి సతీమణిమీడియా తో మాట్లాడుతూ అంబికా గారు పుట్టిన రోజును ఘనంగా జరుపుకోవడం అలాగే ఉమ్మడి జిల్లాలో కూడా మా స్వచ్ఛదాందా సంస్థ ను ప్రతి గ్రామంలో వ్యాప్తి చెందుతుంది అంటూ మీడియాకు తెలిపారు.

## శింగనమల మండల కేంద్రం లో రెవిన్యూ సదస్సు



శింగనమల, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

ఆత్మ రామాలయం గుడి దగ్గర రెవిన్యూసదస్సుకుహాజరైన తహసీల్దార్ బ్రాహ్మయ్య. ఎంపీడీఓ నిర్మాలాకుమారి. యస్ ఐ శరత్ చంద్ర. గ్రామ సర్పంచ్ నాగమునెమ్మ. వైఎస్ ఎంపీపీ విజయ. రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం. ఆదినారాయణ. శింగనమల ఆయకట్టు సంగం అధ్యక్షులు జి సత్యనారాయణ. మసూల్ చంద్రమోహన్. పెద్ద నాగముని. బండివెంకటనారాయణ. మండల సర్వేయర్. స్టీఫెన్ వరకుమార్. గ్రామ సర్వేయర్ పవన్ కుమార్. వి ఆర్ ఓ నవీన్ కుమార్. గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన శుభాకాంక్షలు



శింగనమల, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

అనంతపురం గౌరవ పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి ఆయన నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా గౌరవ పార్లమెంట్ సభ్యులకు బొకే శాలువాతో సన్మానించడం జరిగింది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో అనంతపురం జిల్లా టిఎన్టియుసి అధికార ప్రతినిధి నిట్టూరి శివాజీ జిల్లా బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యగూర పెద్దన్న జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి వడ్డే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజీ కాలువల నిర్మాణానికి భూమి పూజ..



పామిడి, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు పామిడి ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ సహకారంతో పామిడి పట్టణంలోని 17వ వార్డు నందు 7 లక్షల నిధులతో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, జింకల సంజీవ, బొమ్మ మోహన్, వడ్డే శివ, మహమ్మద్ రఫీ, కరూర్ శివ, వెంకటేష్ మరియు కూటమి నేతలు పాల్గొన్నారు..

AP 4PG 20 12 2024 FRIDAY qxp_Layout 1 19-12-2024 10:24 PM Page 3











# ఆశ్చర్యపరుస్తున్న హైదరాబాదీ ఇడ్లీ



స్విగ్గీ ఆర్డర్లలో ఇడ్లీయే రాజానండి బాబూ.. అల్పాహారాల్లో ఇడ్లీకి ఉన్న క్రేజ్ అలాంటిదండి మరి..!

ఎందుకటే గత ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా 3.3 కోట్ల ప్లేట్లను ఆ సంస్థ పంపిణీ చేసింది. అల్పాహార ప్రియుల్లో ఆ ఇడ్లీకి ఉన్న క్రేజ్ ఎంతో తన నివేదికలో వివరించింది. అంతేకాదు.. ఈ సిగ్గీ ద్వారానే హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి అరుదైన రికార్డు సొంత చేసుకున్నాడు. ఆ విశేషాలంటో చదివేద్దామా?

ఇడ్లీ.. ఇడ్లీ.. ఇడ్లీ.. అవును! ఇడ్లీకి ఉన్న క్రేజే వేరు. పూర్వకాలం నుంచి అల్పాహారంగా దీనినే తీసుకుంటున్నారు. ఇడ్లీ లేని హోటలూ ఉండదు. బెంగళూరు వాసులు రవ్వ ఇడ్లీలు, చెన్నై వాసులు నెయ్యి, పొడి ఇడ్లీలు ఇష్టపడితే.. హైదరాబాద్ వాసులు కారం పొడి, నెయ్యి, చట్నీలతో కూడిన ఇడ్లీలు ఇష్టపడతారు. అందుకే ఈ ఇడ్లీలకు ఎక్కడైనా డిమాండ్ ఉంటుంది. వీటి ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు.

ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ ద్వారా గత ఏడాది కాలంగా రూ.ఆరు లక్షలను కేవలం ఇడ్లీల కోసమే ఖర్చు చేశాడంట. ఇడ్లీలంటే తనకు ఎంత ఇష్టమో ఈ రికార్డు ద్వారా నిరూపించాడు. తన కోసమే కాదు.. తన కుటుంబసభ్యులు, స్నేహితుల కోసం ఏడాది మొత్తంలో 8428 ప్లేట్ల ఇడ్లీలను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేశాడు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు.. తాను ఎక్కడికి వెళితే అక్కడ స్విగ్గీలో ఆర్డర్ ఇచ్చేయడం ఈయనకు అలవాటు.

ప్రపంచ ఇడ్లీ దినోత్సవం నాడు ఇడ్లీ ఆర్డర్లపై నిర్వహించిన అధ్యయన నివేదికను స్విగ్గీ సంస్థ విడుదల చేసింది. మరోవైపు ఈ సంస్థ గత ఏడాదికాలంలో దేశవ్యాప్తంగా 3.3 కోట్ల ప్లేట్ల ఇడ్లీలను పంపిణీ చేసినట్టు తెలిపింది. ఆ నివేదిక ప్రకారం ఎక్కువ ఇడ్లీలను ఆర్డర్ చేసిన నగరాల్లో బెంగళూరు, హైదరాబాద్, చెన్నై మొదటి మూడు స్థానాల్లో నిలిచినట్టు తెలిపింది.

కోల్‌కతా, కొచ్చి, ముంబై, కోయంబత్తూరు, పుణే, వైజాగ్, ఢిల్లీ నగరాలు నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది స్థానాల్లో ఉన్నాయి. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోయంబత్తూరు, ముంబై వాసులు డిన్నర్‌గా కూడా ఇడ్లీని ఎక్కువ ఇష్టపడుతున్నట్టు స్విగ్గీ తన సర్వేలో వెల్లడించింది.

చాలా మంది రాత్రి పూట టిఫిన్‌చేసే వాళ్లు కూడా ఇడ్లీపైనే మక్కువ చూపిస్తున్నట్టు ఫుడ్ డెలవరీ సంస్థ స్విగ్గీ పేర్కొంది. అయితే అల్పాహార ఆర్డర్స్‌లో మసాలా దోశ మాత్రం ఫస్ట్ ప్లేస్‌లో ఉంటే, ఇడ్లీ దానిని అనుసరిస్తోంది.

# మామిడిపండుతో టేస్టీ అండ్ సింపుల్ రెసిపీలు

సీజనల్ ఫ్రూట్ మామిడిపండు. వేసవిలో మాత్రమే దొరికే ఈ పండును కచ్చితంగా తినమని చెబుతారు పోషకాహార నిపుణులు. విటమిన్ సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రియెంట్లు అధికంగా ఉంటాయి. ఇది తినడం వల్ల మన శరీరం ఇనుమును సులువుగా శోషించుకుంటుంది. జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక వ్యవస్థకు మామిడిపండు ఎంతో అవసరం. అలాగే బరువు తగ్గించే డైట్ లో కూడా ఇది ఒక భాగం. వీటిని తింటూ బరువును సులువుగా తగ్గొచ్చు. వైద్యులు కూడా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తింటూ బరువు తగ్గమని సూచిస్తారు. మామిడి పండుతో సింపుల్‌గా చేసుకునే రెసిపీలు ఇవిగో. వీటిని పెద్దగా వండాల్సిన అవసరం లేదు.

మామిడిపండు ఓట్స్ స్మూతీ
ఓట్స్ – రెండు స్పూన్లు
మామిడిపండు – ఒకటి
చియా సీడ్స్ – ఒక స్పూన్
నీళ్లు – ఒక గ్లాసు

తయారీ ఇలా
1. స్టవ్ మీద కళాయిని పెట్టి అందులో ఒక గ్లాసు నీరు వేయాలి.
2. ఆ నీళ్లలో ఓట్స్, చియా సీడ్స్ వేసి ఉడికించాలి అవి మెత్తగా అయ్యాక చల్లారనివ్వాలి.
3. ఈ మొత్తం మిశ్రమాన్ని బ్లెండర్లో వేసి జ్యూస్ లా చేసుకోవాలి. 4. ఆ మిశ్రమాన్ని ఒక గ్లాసులో వేసి పైన మామిడి పండు ముక్కలను వేసుకోవాలి. మామిడి పండు ఓట్స్ స్మూతీ రెడీ అయినట్టే.

కొబ్బరితో మామిడిపండు ఓట్ మిల్
లేత కొబ్బరి – 50 గ్రాములు
కొబ్బరి పాలు – అర గ్లాసు
ఓట్స్ – అర కప్పు
మామిడిపండు ముక్కలు – అరకప్పు
డ్రై ఫ్రూట్స్ తరుగు – గుప్పెడు
తేనె – ఒక స్పూను
యాలకుల పొడి – చిటికెడు

1. ఒక గిన్నెలో పైన చెప్పిన అన్ని పదార్థాలను వేసి బాగా కలిపి రాత్రంతా ఉంచాలి.
2. గిన్నెపై మూత పెట్టడం మర్చిపోవద్దుచ లేదా ఫ్రిడ్జ్ లో పెట్టినా మంచిదే.
3. ఉదయం లేచాక వాటిని అల్పాహారంగా తింటే ఆరోగ్యానికి మంచిది. రుచి కూడా అదిరిపోతుంది.

మామిడి సలాడ్
వర్జిన్ ఆలివ్ ఆయిల్ – ఒక స్పూను
పాలకూర – గుప్పెడు
మామిడిపండు – ఒకటి
తేనె – ఒక స్పూను
మిరియాల పొడి– చిటికెడు

1. పాలకూర ఆకులను బాగా కడిగి సన్నగా తురుముకోవాలి.
2. మామిడిపండును కూడా సన్నగా తరగాలి.
3. సలాడ్ చేయడానికి ఒక గిన్నెను తీసుకొని అందులో ఆలివ్



ఆయిల్ వేసి గిన్నె కింద అడుగుభాగానికి బాగా పట్టించాలి.
4. ఆ గిన్నెలో పాలకూర తరుగును, మామిడిపండు తరుగును వేయాలి.
5. వాటిని బాగా కలపాలి. తేనే, పెప్పర్ కూడా చల్లి బాగా కలుపుకోవాలి.
6. ఆలివ్ ఆయిల్‌ను పైన చల్లుకొని సలాడ్ తినాలి.
ఈ మామిడి సలాడ్ కంటికి, చర్మానికి, మెదడుకు, కాలేయ పనితీరుకు మేలు చేస్తుంది.

# దగ్గుతో బాధపడుతుంటే కేవలం 10 నిమిషాల్లో ఇలా సిరప్‌ను ఇంట్లోనే తయారు చేసుకోండి

వాతావరణంతో పాటు వచ్చే రోగాల్లో ముఖ్యమైనవి జలుబు, దగ్గు, జ్వరం, అలెర్జీలు. వీటిలో అతి సాధారణంగా జలుబు, దగ్గు ఎక్కువ మందిని ప్రభావితం చేస్తాయి. మార్కెట్లో దొరికిన దగ్గు సిరప్‌లనే ఎక్కువ మంది వినియోగిస్తారు. అయితే పూర్వం ఈ దగ్గు సిరప్‌లు ఏవి ఉండేవి కాదు. వారు ఇంట్లోనే దగ్గుకు ఔషధాన్ని తయారు చేసుకొని తాగేవారు. కేవలం కొన్ని నిమిషాల్లోనే ఇది తయారైపోతుంది. ఎలాంటి సైడ్ ఎఫెక్టులూ ఉండవు. కాబట్టి సహజ పద్ధతిలో మీరు కూడా ఇంట్లోనే ఇలా దగ్గు సిరప్ తయారు చేసుకొని తాగితే మంచిది.

ఇంట్లోనే దగ్గు ఔషధం తయారీకి ఐదు పదార్థాలు కావాలి. తేనే, మిరియాలు, తులసి, అల్లం,



నిమ్మకాయ వంటి వాటితో ఈ ఔషధాన్ని తయారు చేస్తారు. వీటన్నింటిలో కూడా విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో నొప్పిని, మంటను నయం చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను దూరం చేస్తాయి. చల్లని వాతావరణంలో వచ్చే వ్యాధులతో పోరాడుతాయి. వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి.

తయారీ ఇలా..
ఈ దగ్గు సిరప్ తయారు చేయడానికి ముందుగా కళాయిని స్టవ్ మీద పెట్టండి. ఆ కళాయిలో ఒక కప్పు నీరు, రెండు టేబుల్ స్పూన్ల అల్లం తరుగు, తరిగిన నిమ్మకాయ ముక్కలను వేయండి. మిశ్రమం సగానికి తగ్గేవరకు చిన్న మంట మీద మరిగించండి. తరువాత అర స్పూను మిరియాల పొడిని జోడించండి. అందులోనే నాలుగు తులసి ఆకులు వేసి మరిగించండి. తర్వాత స్టవ్ కట్టేయండి. గోర-ువెచ్చగా మారాక ఒక స్పూను తేనెను అందులో కలపండి. ఆ మిశ్రమాన్ని ఒక సీసాలో వేసి భద్రపరుచుకోండి. మూడు పూటలా భోజనం చేశాక ఒక టేబుల్ స్పూన్ ఔషధాన్ని తాగండి. ఇలా వారం రోజులపాటు ఈ ఔషధాన్ని సేవిస్తే దగ్గు సహజసిద్ధంగానే తగ్గిపోతుంది. సాధారణంగా వచ్చే దగ్గు అయితే ఈ ఔషధాలకు నయం అవుతుంది. ఈ ఔషధానికి దగ్గు నయం కాకుండా ఉంటే అది తీవ్రమైనదిగా పరిగణించవచ్.చు అప్పుడు వైద్యులను కలిసి అల్లోపతి మందులను వాడండి.

దగ్గు మందుల వల్ల తీవ్రమైన సైడ్ ఎఫెక్టులు వస్తున్నట్టు ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. కొన్ని దేశాల్లో కొన్ని రకాల దగ్గు మందులను నిషేధించారు. దానికి కారణం అందులో వాడుతున్న కొన్ని రసాయన సమ్మేళనాలే. ఇలా ఇంట్లోనే సహజసిద్ధంగా దగ్గు ఔషధాన్ని తయారు చేసుకుంటే, ఎలాంటి సైడ్ ఎఫెక్టులు ఉండవు. చెడు ప్రభావాలు పడవు. ఈ మందు మీకు సరిగా పనిచేయకపోయినా, దీనివల్ల కలిగే నష్టం మాత్రం ఉండదు. కాబట్టి ఒకసారి దగ్గుకు ఈ ఔషధాన్ని తయారు చేసుకొని వాడి చూడండి. మీకు దీని వల్ల దగ్గు తగ్గితే భవిష్యత్తులో అల్లోపతి మందులు వాడాల్సిన అవసరం ఉండదు.

# మామిడిపండుతో మిల్క్‌షేక్.. వెరీ

పాలు ఆరోగ్యానికి చాలా మంచిది. ఏకాలమైనా వీటిని తీసుకోవాల్సిందే. అయితే, ఎండాకాలంలో పాలని వేడిగా తీసుకునే బదులు చల్లగా తాగితే బావుంటుంది కదా. అందుకే బెస్ట్ సమ్మర్ స్పెషల్ 5 మిల్క్ షేక్స్ చూడండి. వీటిని మీ డైట్‌లో చేర్చుకోండి.

డేట్ వాల్‌నట్ మిల్క్ షేక్

కావాల్సిన పదార్థాలు..

6 ఖర్జూరాలు 1 టేబుల్ స్పూన్ ఎండు ద్రాక్ష, 5 వాల్‌నట్స్ 1 కప్పు చల్లని పాలు.
తయారీ విధానం.. గిన్నెలో ఖర్జూరం, వాల్‌నట్స్, ఎండుద్రాక్ష వేయాలి. అరకప్పు వేడి నీటిని పోసి వాటిని 15 నిమిషాల పాటు నానబెట్టండి. నీటిని తీసి డేట్స్, వాల్‌నట్స్, ఎండుద్రాక్షలు వేసి బ్లెండ్ చేయండి. 1 కప్పు చల్లని పాలని బ్లెండర్ పోసి బాగా కలపండి. అంతే డేట్ వాల్‌నట్ మిల్క్ షేక్ రెడీ.

యాపిల్ బనానా మిల్క్ షేక్..
కావాల్సిన పదార్థాలు..

1 చిన్న ఆపిల్, 1 అరటిపండు, అర టీస్పూన్ యాలకుల పొడి, 1 కప్పు పాలు, 1 టేబుల్ స్పూన్ తేనె.

తయారీ విధానం..

యాపిల్, అరటిపండు తొక్కని తీసి ముక్కలుగా కట్ చేసి బ్లెండర్‌లో వేయండి. ఇప్పుడు తేనె, యాలకుల పొడి కూడా వేయాలి. దీనంతటిని మెత్తగా మిల్క్‌షేక్‌లా అయ్యే వరకూ బ్లెండ్ చేసి సర్వ్ చేయడమే.

మ్యాంగో మిల్క్ షేక్..
కావాల్సిన పదార్థాలు..
1 మామిడి పండు 1 కప్పు పాలు, 5 జీడిపప్పులు, 1 టేబుల్ స్పూన్ తేనె, చిటికెడు కుంకుమ



పువ్వు, తయారీ విధానం..

ఇప్పుడు బ్లెండర్‌లో మామిడిపండు, పాలు, జీడిపప్పు, చక్కెర, కుంకుమపువ్వు వేయండి. మెత్తగా షేక్‌ల చేయండి. దీనిని గ్లాసులో పోసి మామిడి పండు ముక్కలతో గార్నిష్ చేయండి.

డ్రై ఫ్రూట్ మిల్క్ షేక్..

డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే, సమ్మర్‌లోనూ వీటిని షేక్స్‌లో వాడొచ్చు. అందుకోసం ఏమేం కావాలంటే..

10 జీడిపప్పులు, 5 బాదంపప్పులు, 5 పిస్తా పప్పులు 1 టీ స్పూన్ నానబెట్టిన ఎండుద్రాక్ష, 1 కప్పు పాలు 2 టీ స్పూన్ చక్కెర మీరు మరింత హెల్దీగా తాగాలనుకుంటే తేనె కూడా తీసుకోవచ్చు. చిటికెడు కుంకుమపువ్వు.
తయారీ విధానం.. ఓ గిన్నెలో జీడిపప్పు, బాదం, పిస్తా వేసి పావు కప్పు పాలు పోసి 10 నిమిషాలు నాననివ్వండి. ఇప్పుడు మిగిలిన పాలతో కలిపి బ్లెండ్ చేయండి. ఇప్పుడు కుంకుమపువ్వు, తేనె కూడా వేసుకి మెత్తగా మిల్క్ షేక్ చేసుకోండి. అంతే టేస్టీ మిల్క్ షేక్ రెడీ అయినట్లే.

# వేసవి తాపాన్ని తగ్గించి చల్లగా ఉంచే సూపర్ ఫుడ్స్



సూర్యుడి నెత్తి మీదకు చేరి చెమటగా మారి నాట్యమాడేస్తున్నాడు. వేసవి ఉక్కపోత నుంచి బయట పడటం చాలా కష్టం. కొంతమందికి అయితే చెమటలు కారుతూనే ఉంటాయి. ఫ్యాన్, ఏసీ, కూలర్ ముందే కూర్చుని సేద తీరతారు. చల్లని ఐస్ క్రీమ్స్, డ్రింక్స్ తాగితే పొట్ట కూడా హాయిగా ఉంటుంది. కొన్ని ఆరోగ్యకరమైన ఆహారాలు ఈ వేసవిలో శరీరానికి సరిపోకపోవచ్చు. కానీ కొన్ని మాత్రం శరీరాన్ని చల్లగా ఉంచుతాయై. వేడిని సహజంగా తగ్గించడంలో మీకు సహాయపడే కొన్ని సూపర్ ఫుడ్స్ ఇవే. వీటిని తీసుకుంటే మండే ఎండలో కూడా చల్లగా ఉండవచ్చు.

◉ ఖుస్ గడ్డి నుంచి తయారు చేసేది ఖుస్ షర్బత్. ఇది మిమ్మల్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. అధిక వేడి వల్ల కళలు ఎర్రగా మంటలు అనిపిస్తాయి. ఆ ఫీలింగ్ తగ్గాలంటే ఖుస్ షర్బత్ తాగాల్సిందే.

◉ శరీరాన్ని చల్లబరిచే మరొక అద్భుతమైన పదార్థం సబ్జా. ఒక బాటిల్ నీళ్ళలో సబ్జా గింజలు వేసుకుని తాగుతూ ఉంటే చాలా బాగుంటుంది.

◉ కోకుమ్ జ్యూస్ తాగితే శరీరంలోని వేడి, మంట తగ్గించడానికి ఇదొక గొప్ప మార్గం. శరీరాన్ని చల్లబరుస్తుంది. నిర్జలీకరణాన్ని తగ్గిస్తుంది. వడదెబ్బ నుంచి రక్షణగా నిలుస్తుంది.

◉ బార్లీ నీరు నిర్జలీకరణాన్ని నివారించడంలో సహాయపడుతాయి. పుదీనా, కొత్తిమీర ఆకులు శరీరంలోని వేడిని తొలగిస్తాయి. శరీరంలోని వ్యర్థాలను తొలగించేస్తాయి.


ఇవి మీకు చల్లదనాన్ని మాత్రమే కాదు ఆరోగ్యాన్ని ఇస్తాయి. వేసవిలో ఈ ఉత్తమమైన ఆహారాలు చాలా తేలికగా ఉంటాయి. మిమ్మల్ని రిఫ్రెష్ గా ఉంచుతాయి. వేడిని దూరం చేస్తాయి. ఇవే కాదు కాలానుగుణమైన పండ్లు, కూరగాయలు తీసుకుంటే దాహాన్ని తీర్చేస్తాయి. ఇవే కాదు కొబ్బరి నీళ్ళు, పుచ్చకాయ, మజ్జిగ, కొత్తిమీర ఆకులు, పుదీనా ఆకులు, కీరదోస తీసుకున్నా మంచిది. కొబ్బరి నీళ్ళు తీసుకోవడం వల్ల శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ ని తిరిగి భర్తీ చేస్తుంది. తక్షణ శక్తిని అందిస్తుంది.

AP 4PG 20 12 2024 FRIDAY qxp_Layout 1 19-12-2024 10:24 PM Page 4



# వన్ అండ్ ఓన్లీ రష్మిక .. ఒకే నెలలో రెండు 900 కోట్ల సినిమాలతో ఏ హీరోయిన్‌కి లేని రికార్డ్





ప్రస్తుతం భారతీయ చిత్ర పరిశ్రమలో ఉన్న టాప్ మోస్ట్ హీరోస్ లిస్ట్ లో మన సౌత్ హీరోల పేర్లే ఎక్కువ కనిపిస్తాయి. వీరితో పాటుగా ఇండియన్ సినిమా టాప్ అండ్ బిజీ హీరోయిన్స్ లిస్ట్ తీసినా హిందీ హీరోయిన్స్ పేర్లు ఎక్కువ రావచ్చు కానీ ఒక్క హీరోయిన్ డామినేషన్ మాత్రం మామూలు లెవెల్లో లేదని చెప్పాలి. కాగా ఆ హీరోయిన్ నే నేషనల్ క్రష్ రష్మికా మందన్నా..

రష్మిక పరిచయం అవ్వడానికి సౌత్ నుంచే అయ్యినప్పటికీ ఇపుడు పాన్ ఇండియా సినిమాని రూల్ చేస్తుంది. కాగా రష్మిక హీరోయిన్ గా ఇపుడు చేస్తున్న లేటెస్ట్ చిత్రాలు చాలానే ఉన్నాయి కానీ తాను నటించిన లేటెస్ట్ భారీ చిత్రం ఒకటి మాత్రం ఇండియన్ సినిమాని షేక్ చేస్తుంది. ఆ సినిమానే పుష్ప 2 ది రూల్.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా దర్శకుడు సుకుమార్ కాంబినేషన్ లో వచ్చిన ఈ చిత్రంలో రష్మిక తన పెర్ఫామెన్స్ తో పాటుగా బోల్డ్ హాట్ షోతో కూడా ఓ రేంజ్ లో అలరించింది. కాగా ఈ సినిమాతోనే రష్మికా తన కెరీర్‌లో మొట్టమొదటి 1000 కోట్ల క్లబ్‌లో చేరిన సినిమాలో నటించిన హీరోయిన్‌గా నిలిచారు. అయితే ఆమె ఇపుడు టోటల్ ఇండియన్ సినిమా దగ్గర ఒక ఇంట్రెస్టింగ్ అండ్ సెన్సేషనల్ రికార్డు తాను తన ఖాతాలో వేసుకున్నట్టుగా ఇపుడు తెలుస్తుంది.

ఒక్క ఏడాది వ్యవధిలో అది కూడా ఒకే నెలలో యాదృచ్ఛికంగా ఆమె నటించిన సెన్సేషనల్ పెర్ఫామెన్స్ చిత్రాలు 900 కోట్లకి పైగా గ్రాస్ ని అందుకొని సంచలనం సెట్ చేసాయి. దీనితో ఇండియన్ సినిమా దగ్గర రష్మిక మందన్నాకి ఈ బోగ్ రికార్డు సొంతం అయ్యింది అని చెప్పాలి. మరి ఒక 900 కోట్ల సినిమా లేటెస్ట్ పుష్ప 2 అని అందరికీ తెలుసు. కానీ మరో సినిమా ఏదంటే .. సరిగ్గా ఇదే డిసెంబర్ 2023లో విడుదల అయ్యిన చిత్రం యానిమల్.

బాలీవుడ్ స్టారో హీరో రణబీర్ కపూర్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించారు. ఇలా ఒకే నెలలో రెండు సార్లు 900 కోట్ల బాక్సాఫీస్ కలెక్షన్స్ కొట్టిన వన్ అండ్ ఓన్లీ హీరోయిన్ గా ఇపుడు ఇండియన్ సినిమా దగ్గర నేషనల్ క్రష్ నిలిచింది. అంతేకాదు.. ఈ రెండు సినిమాల్లో కూడా హీరోలు రష్మిక కాళ్ళ దగ్గరే వచ్చారు అని మరో క్రేజీ కో ఇన్సిడెంట్ కూడా కలిసిన సంగతి అందరికీ తెలిసిందే. దాని తర్వాత బాక్సాఫీస్ దగ్గర కూడా ఇలా కలవడం గమనార్హం.

ఇక రష్మిక నుంచి ఇది మాత్రమే కాకుండా రానున్న రోజుల్లో పాన్ ఇండియా లెవెల్లో మరిన్ని చిత్రాలు ఉన్నాయి. వీటిలో ధనుష్ తో కుబేర.. అలాగే హిందీలో సల్మాన్ ఖాన్ మురుగదాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న సికందర్. అలాగే మరిన్ని ఇతర సినిమాలు చేస్తూ రష్మిక బాలీవుడ్ హీరోయిన్స్ కి సైతం గట్టి పోటీని ఇస్తూ టాప్ రేంజ్ లో దూసుకెళ్తుంది. ప్రస్తుతానికి పుష్ప 2 సక్సెస్‌ని రష్మిక ఎంజాయ్ చేస్తున్నారు.




# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..




సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# ధనుష్‌తో కాంట్రవర్సీపై నయనతార ఓపెన్ క్లారిటీ .. ఇంత జరిగినా తగ్గట్లేదుగా





రీసెంట్‌గా సౌత్ ఇండస్ట్రీలో ఓ రేంజ్‌లో హైలైట్ అయిన పలు అంశాల్లో భారీ సినిమాల విడుదలలు మాత్రమే కాకుండా వాటితో పాటుగా పలు క్రేజీ కాంట్రవర్సీలు కూడా స్పెషల్ అటెన్షన్ ని తెచ్చుకున్నాయి . వీటిలో కొన్ని రోజులు అయినా మాంచి ఎంటర్టైన్మెంట్‌ని ఇచ్చిన కాంట్రవర్సీ మాత్రం తమిళ స్టార్ హీరో అండ్ హీరోయిన్లు ధనుష్ , నయనతారల కాంట్రవర్సీ అని చెప్పాలి.

భారీ మొత్తంలో డబ్బులకి తన పెళ్లి డాక్యుమెంటరీ హక్కులను పాపులర్ ఓటిటి సంస్థ నెట్ ఫ్లిక్స్‌కి అమ్ముకున్న సంగతి తెలిసిందే. ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాణం వహించిన నానుమ్ రౌడీ దాన్ సినిమా తాలూకా విజువల్స్ ఒక మూడు సెకండ్స్ పాటు కనిపించడంతో ధనుష్ లీగల్ గా తన సినిమా కాపీ రైట్ ఇష్యూ రైజ్ చేసి నయన్ కి షాకిచ్చాడు.

అయితే ధనుష్ సైలెంట్ గానే నోటీసులు పంపితే దానిని నయనతార ఓపెన్ గా పెద్ద ప్రెస్ నోట్ రిలీజ్ చేసి బహిర్గతం చేసింది. ఇక అక్కడ నుంచి ఇద్దరి నడుమ మంచి మసాలా స్టార్ట్ అయ్యింది. మొదట నయన్‌కి చాలా మంది సపోర్ట్ చేసినప్పటికీ నెమ్మదిగా ధనుష్‌కి పాజిటివిటీ పెరగడం మొదలైంది. ఇలా ఇద్దరి నడుమ రగడ పెరుగుతూ వెళుతుంది.

మరి ధనుష్ తనకి 10 కోట్లు కట్టాలని నయన్‌ని ఇరికిస్తే నయన్ ఏమో ఇన్ డైరెక్ట్ గా పలు వార్నింగ్స్ కూడా ఇచ్చేది. ఇలా ఈ హైడ్రామా ఇపుడు ఒక రియాలిటీకి వస్తుంది. లేటెస్ట్‌గా నయనతార ఈ కాంట్రవర్సీపై డైరెక్ట్‌గానే ఓపెన్ అయ్యింది. తాను ఏం చెప్తుందంటే.. తాము డాక్యుమెంటరీ సమయంలోనే ఆ సినిమా విజువల్స్ కోసం ధనుష్ ని అప్రోచ్ కావడానికి ట్రై చేసాం అని నయన్ తెలిపారు. తన దగ్గర నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకుందాం అనే అనుకున్నాము కానీ అతను అందుబాటులో లేడు అని చెప్పింది.

అలాగే తాము ఆ సినిమా నుంచి కేవలం నాలుగు లైన్స్ మాత్రమే తీసుకుందాం అనుకున్నాము కానీ అది కూడా కుదరలేదు. అయినా తమ డాక్యుమెంటరీలో చూపించిన విజువల్స్ కూడా అప్పుడు యూనిట్ సభ్యులు సెల్‌ఫోన్ కెమెరాతో చిత్రీకరించినవి మాత్రమేనని నయనతార తెలిపారు. ఇవి కేవలం షూట్ మధ్యలో విజువల్స్ అని.. వాటికి కూడా అభ్యంతరం చెప్పడం తనకు నచ్చలేదు అన్నట్టు వ్యాఖ్యానించింది

ధనుష్ తమకి మంచి ఫ్రెండ్ అయినప్పటికీ ఇలా జరిగిపోయింది అని నయనతార తెలిపారు. అయినా తాను భయపడటం లేదని.. నేను ఏదన్నా తప్పు చేస్తే భయపడాలి తప్ప.. నేను తప్పు చెయ్యలేదు కాబట్టి భయపడను అని ఈ వివాదంపై కీలక కామెంట్స్ చేసింది. దీనితో వీరి కాంట్రవర్సీలో ఫైనల్ గా ధనుష్ పై కామెంట్స్ చేయడం కోలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ఇది పక్కన పెడితే ధనుష్ , నయనతారలు పలు చిత్రాలు చేస్తూ బిజీగా ఉన్నారు.

# వికటకవి వెబ్ సిరీస్ రివ్యూ అండ్ రేటింగ్

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలోని అమరగిరి ప్రాంతంలోని దేవతల గుట్ట ఆటవీ ప్రాంతంలో మిస్టరీగా ప్రజలు జ్ఞాపకశక్తి కోల్పోయి గతం కోల్పోతుంటారు. ఈ మిస్టరీని ఛేదించడానికి ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన విద్యార్థి రామకృష్ణ (నరేష్ అగస్త్య) డిటెక్టివ్ అవతారం ఎత్తి అమరగిరి చేరుకొంటాడు.

అమరగిరి గ్రామస్థులు ఎందుకు గతాన్ని మరిచిపోతుంటారు? దేవతల గుట్టలో అగ్ని వర్షం కురువడానికి దేవత శాపమే కారణమా? ఇంతకు రామకృష్ణ ఎవరు? అమరగిరికి రామకృష్ణ ఎందుకు వెళ్లాడు? రామకృష్ణను ఆ గ్రామ పెద్ద రాజ నర్సింహా రావు (సిజ్జు), ఎమ్మెల్యే రఘుపతి (రఘు కుంచె) ఎందుకు అడ్డుకున్నారు? మహాదేవ్ (తారక్ పొన్నప్ప)కు రామకృష్ణ ఉన్న రిలేషన్ ఏమిటి? లక్ష్మీ (మేఘా ఆకాశ్)తో ప్రేమ బంధం ఎలా సాగింది? సౌత్ పాకిస్థాన్ ఏర్పాటు లక్ష్యంగా అజయ్ ఖాన్ చేసిన దుష్ట ప్రయత్నాలను రామకృష్ణ ఎలా తిప్పికొట్టాడు? అనే ప్రశ్నలకు సమాధానమే వికటకవి వెబ్ సిరీస్ కథ.

వికటకవి కథ విషయానికి వస్తే.. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం బ్యాక్ డ్రాప్‌తో స్టోరీ 70వ దశకంలో ప్రారంభమవుతుంది. అటవీ ప్రాంతంలో ఓ ప్రదేశానికి వెళ్లిన వారంతా గతాన్ని మరిచిపోవడమనే పాయింట్‌తో ప్రేక్షకుడిని కథలోకి దర్శకుడు ప్రదీప్ మద్దాలి తీసుకెళ్లిన తీరు బాగుంది. చిన్న చిన్న ట్విస్టులతో ప్రతీ ఎపిసోడ్‌లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేసిన విధానం బాగుంది. ఫ్లాష్ బ్యాక్‌ను డీల్ చేసిన విధానం, పాత్రలను కథలోకి జొప్పించిన విధానం ఆయన ప్రతిభకు అద్దం పట్టింది. ఎమోషన్స్‌తోపాటు యాక్షన్ పార్టుగా తీర్చిదిద్దిన తీరు మెప్పించేలా ఉంది.

నటీనటుల విషయానికి వస్తే.. రామకృష్ణగా నరేష్ అగస్త్య బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడనే కంటే.. వెబ్ సిరీస్‌ను మొత్తం తన భుజాల మీద మోశాడనే చెప్పాలి. రామకృష్ణగా మాత్రమే కనిపిస్తూ.. మెచ్యూరిటీతో కూడిన నటనను ప్రదర్శించాడు. తన కెరీర్‌లో ఈ వెబ్ సిరీస్ ద్వారా బెస్ట్ ఇచ్చాడనే ఫిలింగ్ కల్పించాడు. రాజాగా సిజ్జు హుందాతనంతో కనిపించాడు. ఎమ్మెల్యే రఘుపతిగా మరోసారి రఘు కుంచె చెలరేగిపోయాడు. పవర్‌ఫుల్ విలనిజంతో నటుడుగా తన రేంజ్ ఏంటో చెప్పకనే చెప్పాడు. మహదేవగా తారక్ పొన్నప్ప, లక్ష్మీగా మేఘా ఆకాశ్, మిగితా పాత్రల్లో కనిపించిన వారాంత ఉత్తమ నటనను ప్రదర్శించారు.

మిస్టరీ, సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌కు ఏం రేంజ్ మ్యూజిక్ కావాలో ఆ స్థాయిలో అజయ్ అరసదా సంగీతాన్ని అందించాడు. సోషబ్ సిద్ధిఖీ సినిమాటోగ్రఫి సిరీస్‌ను రిచ్‌గా మార్చింది. స్టోరీ ఎలిమెంట్స్‌కు తగినట్టుగా కలర్ టోన్ ఉపయోగించిన తీరుతో సన్నివేశాలు మరింత రిచ్‌గా కనిపించాయి. ఎడిటింగ్ విభాగం పనితీరు బాగుంది. సీజీ వర్క్‌పై మరింత దృష్టిపెట్టాల్సి ఉండాల్సిందనిపిస్తుంది. రజనీ తాళ్లూరి నిర్మాతగా అనుసరించిన ప్రొడక్షన్ వ్యాల్యూస్ హై స్టాండర్డ్స్‌లో ఉన్నాయి.

దేశభక్తి, రూరల్ డ్రామా, మిస్టరీ, సస్పెన్స్, యాక్షన్ తదితర అంశాలను కలబోసి రూపొందించిన థ్రిల్లర్ మూవీ వికటకవి. ఈ మధ్యకాలంలో వచ్చిన వెబ్ సిరీస్‌లో ది బెస్ట్ అనే ఫీలింగ్ కల్పిస్తుంది. యాక్టర్ల పెర్ఫార్మెన్స్, టెక్నిషియన్స్ పనితీరు ఈ సినిమాను అత్యంత బలంగా మార్చాయి. తెలంగాణ డైలాగ్స్ పర్‌ఫెక్ట్ సింక్‌లో పేలాయి. కథాపరంగా, మేఘా ఆకాశ్ క్యారెక్టర్ పరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉండేదనిపిస్తుంది. ఓవరాల్‌గా నిరాశపరచకుండా.. మంచి అనుభూతిని కలిగిస్తుంది. జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. మీకు తీరిక ఉన్న సమయంలో చూస్తూ చక్కగా ఎంజాయ్ చేయవచ్చు. డోంట్ మిస్ ఇట్.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com